మహబూబాబాద్ రూరల్: క్యాంపు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మరిపెడ : మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్ సింధూర, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్‌రావు

పెద్దవంగర: బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న పార్టీ నేతలు

కురవి: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీవో వీరబాబు

మహబూబాబాద్ రూరల్: కిరాణా వర్తక సంఘంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న జిల్లా అధ్యక్షుడు జనార్దన్

త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం

- మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత
- పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 15: ఎంతో మంది త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఐక్యంగా దేశాభివృద్ధికి కృషి చేయాలని, స్వాతంత్ర్య కోసం వీర మరణం పొందిన వారిని స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్, అశోక్ నాయక్, శ్రీను, మంగళంపల్లి కన్న, ఖాదర్ బాబా, వెంకన్న, పాషా పాల్గొన్నారు.

దేశ అభివృద్ధిలో యువత కీలకపాత్ర వహించాలి

యువత దేశ అభివృద్ధిలో కీలకపాత్ర వహించాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. పట్టణంలోని గౌతమి జూనియర్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నేటి యువత అన్ని రంగాల్లో మంచి నైపుణ్యం సాధించాలని, నిరంతరం కష్టపడిన వారు విజయాలు సాధిస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సంధ్యారాణి, ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, బాలాజీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

గూడూరు: తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న డీటీ కోమల

డోర్నకల్: పీహెచ్‌సీలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీహెచ్‌వో వీరబాబు

నర్సింహులపేట: కార్యాలయం ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ నాగరాజు

అన్ని రంగాల్లో జిల్లా సమగ్రాభివృద్ధి

- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్
- కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ
- మిఠాయిలు పంచి, సేవా కార్యక్రమాలు
- మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో వేడుకల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు
- స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ఉత్తమ అధికారులకు అవార్డుల ప్రదానం
- జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ): జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చేయడంతో పాటు అనేక ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రథమ స్థానంలో ఉండేలా చర్యలు చేపట్టనున్నట్లు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. గురువారం 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పాల్గొని పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేసి అనంతరం మాట్లాడారు. ప్రజలు సామాజిక, ఆర్థిక అభివృద్ధితో పాటు మెరుగైన విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు సమకూర్చడం, సమగ్ర మానవ అభివృద్ధికి కృషి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడుతలో 27,652 మంది రైతులకు రూ.156.02 కోట్లు, రెండో విడుతలో 20,426 మందికి రూ.201.93 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. మూడో విడుత రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు నేటి నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 836 మంది రైతులు మరణించగా 75 మంది రైతులకు క్లెయిమ్స్ పరిష్కరించి వారి నామినీల ఖాతాల్లో రైతు బీమా ద్వారా రూ.35.25 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. మహాలక్ష్మి ద్వారా 1,16,162 మందికి లబ్ధి చేకూరుతోందని, ఇప్పటివరకు 1,48,544 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిందని, ఇందుకు రూ. 4.26 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు. గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉచితంగా అందిస్తోందని, ఇప్పటివరకు 97,457 జీరో బిల్లులు జారీ చేసిందని, 97,457 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందన్నారు. జిల్లాలో ప్రతి నెలా 14.53 లక్షల మంది మహిళలు బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నాని, దీని ద్వారా 6.5 కోట్ల మందికి లబ్ధి చేకూరిందనారు.

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్, పక్కన కలెక్టర్, ఎస్పీ, అధికారులు

ఉత్తమ అధికారులకు అవార్డులు

మహబూబాబాద్ రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, జిల్లా విద్యా శాఖ, గ్రామీణాభివృద్ధి, ఎక్సైజ్ శాఖల్లోని ఉద్యోగులు ప్రతిభ కనబర్చడంతో వారిని సన్మానించారు. వివిధ శాఖల్లోని ఉత్తమ అధికారులు 122 మందికి ఎమ్మెల్యే, కలెక్టర్ అవార్డులు అందజేశారు. స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రభుత్వ విప్, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌తో కలిసి సందర్శించి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డేవిడ్, లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. వైద్యారోగ్యం, సంక్షేమం, గిరిజన సంక్షేమం, గ్రామీణాభివృద్ధి సంస్థ, విద్యాశాఖ, పారెస్ట్, ఆర్టీసీ, ఐసీడీఎస్ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. అనంతరం మానుకోట, గూడూరు కసూర్బా పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాలకు నృత్యాలు చేశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు దేశభక్తి తెలిపే నృత్యం, తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యార్థులు గిరిజన, ఆదివాసీ వేషధారణతో ప్రత్యేక డాన్స్ చేశారు.

జిల్లా కేంద్రలోని ఎన్టీయార్ స్టేడియంలో సాంస్కృతిక వేడుకల్లో విద్యార్థినులు

గార్ల: సీతంపేట జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థినికి నగదు బహుమతి అందజేస్తున్న దాత వేదశ్రీ

బయ్యారం: కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న తాహసీల్దార్ విజయ

నెల్లికుదురు: కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో బాలరాజు

దంతాలపల్లి: జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

తొర్రూరు: కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్జి సరిత

గంగారం: తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రాము

అంబరాన్నంటిన సంబురాలు

నమస్తే నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. గ్రామగ్రామాన ప్రభుత్వ, ప్రైవేట్, రాజకీయ, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రముఖులు పాల్గొని దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వీట్లు పంచి, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ కార్యాలయం, హెడ్ క్వార్టర్‌లో ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహబూబాబాద్ క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పార్టీ సీనియర్ నాయకులు నాయిని రంజిత్, తేళ్లశ్రీను, అశోక్ నాయక్, ఎల్లి మల్లయ్య, ఆవుల వెంకన్న, కత్తుల ఎలేందర్, పోతురాజు, గోగుల రాజు, షకీల్ పాల్గొన్నారు. 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డోర్నకల్ ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ నర్సింహమూర్తి జెండాను ఎగురవేస్తున్న క్రమంలో తాడు వదిలి వేయడంతో జెండా కిందకు జారీ కాళ్లపై పండింది. వెంటనే ఎంపీడీవో శ్రీనివాసరావు తాడును పైకి లాగి జాతీయ జెండాను ఎగురవేశారు. బయ్యారం మండలం గంగాబజారుకు చెందిన మహిళా కూలీలు వెంకట్రాంపురం సీవారుల్లోని పొలంలో నాటు వేసేందుకు వెళ్లి అక్కడే జెండాను ఆవిష్కరించారు. తొర్రూరులోని హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ భాస్కర్ ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండాను పతాక కమిటీ చైర్మన్ డాక్టర్ పీ సోమేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మరిపెడలోని పీఏసీఎస్ వద్ద డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గూడూరు: మండలంలోని పొనుగోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని భూక్యా స్రవంతి, ఉపాధ్యాయురాలు బుర్ర రజిత ఢిల్లీలోని ఎర్రకోటలో ప్రధాని నరేంద్రమోడీ జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొని సందేశాన్ని విన్నారు. ఉపన్యాసం, స్వాంతంత్ర్య వేడుకల్లో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో కలిసి పాల్గొన్నారు.

ఇనుగుర్తి: జెండా వద్ద కొబ్బరికాయ కొడుతున్న హెచ్ఎం చైతన్య

మానుకోటలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సఖి- వన్‌స్టాప్ సెంటర్ వద్ద పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్పీ, పోలీస్ అధికారులు

కొత్తగూడ: నాయకుల వేషధారణలో చిన్నారులు

కేసముద్రం: జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ దామోదర్

చిన్నగూడూరు: పోలీస్ స్టేషన్‌పై జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్సై ఝాన్సీ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 15 : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సామాజిక సేవకుడు ధారవత్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని కొమ్ముగూడెం ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీ షర్ట్‌లు, బెల్ట్‌లు, టైలు పంపిణీ చేసి మాట్లాడారు. హెచ్ఎం శివలక్ష్మి, సెక్రటరీ కృష్ణవేణి, గ్రామ పెద్దలు బీమ్లా, మాలిక తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతిని కాపాడుకుందాం

కురవి, ఆగస్టు 15: గిరిజన సంస్కృతిని కాపాడుకునేందుకు ప్రతి గిరిజనుడు కట్టుబడి ఉండాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్ననాయక్ అన్నారు. గురువారం మండలంలోని పలు తండాల్లో తీజ్ ఉత్సవాలు నిర్వహించగా, ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోత్ కిషన్, బానోత్ సీతారాంనాయక్, దూప్‌సింగ్ నాయక్, సిరియానాయక్, రాజునాయక్, బానోత్ గంగాబాయ్, బానోత్ అరుణ, సమైక్య పాల్గొన్నారు.

తీజ్ వేడుకల్లో పాల్గొన్న వెంకన్ననాయక్, గిరిజనులు

ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు ఉపకార వేతనాలు అందజేత

కురవి, ఆగస్టు 15: విద్యారంగాన్ని ప్రోత్సహించడమే కెనరా బ్యాంకు లక్ష్యమని జిల్లా కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ భూక్యా రాజేశ్ అన్నారు. గురువారం మండలంలోని నేరడ మోడల్ స్కూల్‌లో 5,6,7వ తరగతి విద్యార్థినులు భూక్యా గౌతమి, బానోత్ గాయత్రి, బాదావత్ శ్రీవిద్యకు ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున, 8, 9,10 తరగతి విద్యార్థినులు లునావత్ కీర్తి, ఇర్రి భార్గవి, బోడ కల్యాణికి రూ.5వేల చొప్పున ఉపకార వేతనాలు అందజేశారు. భవిష్యత్‌లో కెనరా బ్యాంకు పేద విద్యార్థినుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్లు లునావత్ బాసు, తేజావత్ సుజాత, మౌనిక, నేరడ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్ అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ఫ్లెక్సీల రగడ

- ఫొటో చిన్నగా ఉందని ఒకచోట.. చివరకు వేశారని మరోచోట
- ఫ్లెక్సీని చింపిన ఇరువర్గాల కార్యకర్తలు
- మహబూబాబాద్ జిల్లాలో గ్రూపు తగాదాలు

బొజ్జన్నపేటలో చించి వేసిన ఫ్లెక్సీ

నర్సింహులపేటలో ఫ్లెక్సీలో ఫొటోపై పేపర్ అంటించిన కాంగ్రెస్ కార్యకర్త

నర్సింహులపేట, ఆగస్టు 15 : 'నా ఫొటో చివరకు ఉంటుందా.. మా నాయకుడి ఫొటో చిన్నగా వేస్తావా.. మా గ్రామంలో నీ పెత్తనం ఏంది.. నేను మొదటి నుంచి పార్టీ కోసం పనిచేశా' అంటూ కాంగ్రెస్ పార్టీ గ్రూపులో గొడవలు జరగడం చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం బొజ్జన్నపేటలో ఈ నెల 11న జరిగిన బోనాల పండుగ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త తన సొంత ఖర్చులతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశాడు. అయితే ఓ కార్యకర్త ఫ్లెక్సీలో తన ఫొటో చిన్నగా ఉందంటూ అతడితో గొడవకి దిగి దానిని చింపి వేశాడు. దీనికి తోడు నర్సింహులపేట మండల కేంద్రంలో బోనాల పండుగ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో తనకంటే తక్కువ పదవి ఉన్నవాళ్ల ఫొటో ముందు పెట్టారంటూ కొందరు గొడవకు దిగారు. దీనికి తోడు పడమటిగూడెం గ్రామానికి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో మరో గ్రామానికి చెందిన వ్యక్తి వచ్చి ఇసుక వసూళ్లపై ఎమ్మెల్యేకు ఎందుకు ఫిర్యాదు చేశావంటూ గొడవకు దిగారు. రాత్రి 12 గంటల వరకు కొనసాగడంతో వారించిన తమను కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు గురిచేశారని స్థానికులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న మండల నాయకుడు అక్కడకు చేరుకుని సర్దిచెప్పినట్లు సమాచారం. మండల కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నాయకులు గ్రూపులుగా విడిపోయి గొడవలకు దిగుతున్నారని పలువురు వాపోయారు.

కులం పేరుతో దూషించాడని పోలీసులకు ఫిర్యాదు

దంతాలపల్లి, ఆగస్టు 15: తనపై దాడిచేసి కులం పేరుతో దూషించాడని ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గురువారం బాధితుడి మండల కేంద్రానికి చెందిన నార్కుటి సాయికిరణ్ విలేకర్లతో మాట్లాడారు. తాను ఇంట్లో ఉండగా ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు సంపత్ వచ్చి కాంగ్రెస్ యూత్ ఎన్నికల్లో ఆన్‌లైన్ ఓటింగ్ ఎందుకు చేస్తున్నావంటూ కులం పేరుతో దూషించి భయభ్రాంతులకు గురిచేశాడన్నారు. ఈ ఘటనపై న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేపిన్నట్లు సాయికిరణ్ తెలిపాడు.

కారు బోల్తా..

కేసముద్రం, ఆగస్టు 15: మండల కేంద్రంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో కారు బోల్తా పడగా ఒకరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. డోర్నకల్‌కు చెందిన భోగి క్రాంతి కుమార్ భార్య, కుమారుడితో కలిసి గురువారం నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి వెళ్లి వస్తున్నాడు. కేసముద్రం సమీపంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కుమారుడు విశ్రాంతికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స కోసం దవాఖానకు తరలించారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

డోర్నకల్, ఆగస్టు 15: చిల్కోడు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు స్టేట్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు గురువారం మధ్యాహ్న భోజనం సమయంలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ 11 ఏండ్లుగా ఒకే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నామని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను వెంటనే బదిలీ చేయాలన్నారు. ఒకటో తేదీన వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు జ్యోతి, సాత్విక్, భాస్కర్, గ్లోరీ, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఈతలో రెండు దూడల జననం..

తొర్రూరు, ఆగస్టు 15: మండలంలోని వెంకటాపురానికి చెందిన రైతు శీలం రామన్న డెయిరీ ఫామ్ నిర్వహిస్తున్నాడు. గురువారం పాడి గేదె రెండు దూడలకు జన్మనిచ్చింది. అవి గర్భంలోనే పేగులు చుట్టుకొని ఉండడంతో పశు వైద్యుడు, గోపాలమిత్ర యాకూబ్‌రెడ్డి ఎంత కష్టపడినా ఫలితం దక్కలేదు. జన్మించిన రెండు గంటల్లోపే అవి మృతి చెందాయని రైతు రామన్న తెలిపారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 15: ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని డాక్టర్ రాము అన్నారు. గురువారం మండలంలోని మాధవాపురం జడ్పీ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఉత్తమ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. హెచ్ఎం సంకా బద్రినారాయణ, ఉపాధ్యాయులు నాగయ్య, అంజయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

మెడికోపై లైంగిక దాడిని ఖండించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 15: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో మెడికల్ కాలేజీ విద్యార్థినిపై లైంగికదాడి చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ కార్యదర్శి చంద్రన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడికోపై లైంగికదాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

దాట్ల గ్రామపంచాయతీకి ఫ్రీజర్ అందజేత

ఫ్రీజర్ అందజేస్తున్న యూత్ సభ్యులు

దంతాలపల్లి, ఫిబ్రవరి 17: మండలంలోని దాట్ల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రూ.80వేల విలువైన ఫ్రీజర్‌ను గ్రామ పంచాయతీకి గురువారం ప్రత్యేకాధికారి కృష్ణయ్య చేతులమీదగా బహూకరించారు. గ్రామం అభివృద్ధిలో భాగంగా యూత్ సభ్యులు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కార్యదర్శి భూలక్ష్మి, యూత్ అధ్యక్షుడు కృష్ణమోహన్‌రాజు, రమేశ్, భాస్కర్, వెంకన్న, సురేశ్, సతీశ్, అమరేందర్, నవీన్, నరేశ్ పాల్గొన్నారు.

మరిన్ని జిల్లా వార్తలు 8వ పేజీలో